


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,14 మే 2025

8 పేజీలు


### మాక్ డ్రిల్ ద్వారా జరిగే

# నష్టాన్ని అరికట్టవచ్చు

**- కలెక్టరేట్‌లో నిర్వహణ - కళ్లకు కట్టినట్లుగా చూపించిన అధికారులు**







**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రకృతి వైపరిత్యాలు, అగ్నిప్రమాదాలు, వరదలు వంటి సంక్షోభాలను ఎదుర్కోవడంతోపాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తంచేసి అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్స్ ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్విచెప్పారు. మంగళ వారం ఏలూరు కలెక్టరేట్‌లో అనుకోని విపత్తులు సంభవించినప్పుడు ఎదుర్కొనేందుకు ఉద్యోగులు,ప్రజల్లో అవగాహన తీసుకువచ్చేందుకు సంబంధిత శాఖలు మాక్ డ్రిల్స్ నిర్వహించారు.రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ జారీచేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మాక్ డ్రిల్ నిర్వహణ వల్ల ప్రజల భద్రత, సన్నద్ధతను గణనీయంగా మెరుగుపడు తుందన్నారు.విపత్తు సమయంలో తీసుకోవల్సినచర్యల గురించి అవగాహన కల్పించి తద్వారా ప్రజలు

- తరువాయి 2లో..

## కలెక్టర్ నాగరాణికి రెడ్ క్రాస్ అవార్డు జిల్లా వాసులకు

# గర్వ కారణం

**- శాలువాతో సత్కరించిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ**



**భీమవరం,మేజర్ న్యూస్ :** మానవతా సేవల్లో చూపిన విశేష కృషికి గుర్తింపుగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్రస్థాయి అవార్డు పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ సి.హెచ్.నాగరాణి గవర్నర్‌చే అందుకోవటం జిల్లా వాసులందరికీ గర్వకారణం అని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఈ నెల 8వ తేదీన విజయవాడలో జరిగిన వరల్డ్ రెడ్ క్రాస్ డే సందర్భంగా గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ చే జిల్లా కలెక్టర్ నాగరాణి రెడ్ క్రాస్ రాష్ట్ర స్థాయి అవార్డును అందుకున్న నేపథ్యంలో మంగళవారం సాయంత్రం భీమవరంలోని కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ నాగరాణిని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ వరదల సమయంలో కలెక్టర్ నాగరాణి ప్రోటోకాల్‌లు పక్కనపెట్టి, స్వయంగా నష్టపోయిన ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని తక్షణ సహాయం అందించడంలో ఆమె తీసుకున్నచొరవ,

- తరువాయి 2లో..

## నాటు తుపాకీ పేలి ముగ్గురు పక్షుల వేటగాళ్లకు తీవ్ర గాయాలు

**కైకలూరు,మేజర్‌న్యూస్ :** నాటు తుపాకీ మందు పేలి ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి కైకలూరు మండలం రామవరం గ్రామంలోగత కొంత కాలంగా తమిళనాడుకు చెందిన కొంతమంది బతుకు దెరువు కోసం రామవరం ప్రాంతానికి వచ్చి చేపల చెరువు, రొయ్యలచెరువులపై కాపలా దారులుగా జీవనం సాగిస్తుంటారు. అయితే చేపల చెరువులపైనాటు తుపాకీతో పక్షులను బెదిరిస్తుం టారు. స్థానికంగా రామవరం గ్రామంలో ఉండటానికి ఇల్లుఅద్దెకి తీసుకొనినాటు తుపాకీ లోకి ఉపయోగించే మందుతయారీ చేస్తుండగా ప్రమాదవశాత్తు ఒక్కసారిగా పేలడంతో మందు సామాగ్రిధాటికి తీవ్ర గాయాలైన ముగ్గురు వ్యక్తులు చరణ్, సతీష్,మనిని హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానికంగా భారీ శబ్దం సంభవించటంతో చుట్టుపక్కల నివాసముంటున్న గ్రామస్తులు భయాందోళనకు గురైయ్యారు. సంఘటన స్థలానికి రూరల్

- తరువాయి 2లో..



## రూ.71.28 లక్షల విలువైన 594 సెల్ ఫోన్లు రికవరీ







**- ఇప్పటివరకు రూ.4.75 కోట్లు విలువైన 2,976 ఫోన్లు స్వాధీనం**

**- జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ వెల్లడి**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ నాయకత్వంలో సిసిఎస్, సైబర్ క్రైమ్,లా అండ్ ఆర్డర్ విభాగాల సమిష్టి కృషిలోభాగంగా,గత 3నెలల కాలంలో సిఈఐఆర్ పోర్టల్‌ద్వారా594 దొంగిలించిన, పోయిన మొబైల్ ఫోన్లు రూ. 71.28 లక్షలు)15వ విడతగాస్వాధీనం చేసుకున్నట్టు జిల్లా ఎస్పీ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పి ప్రతాప్ శివకిషోర్ విలేకర్లకు వివరాలు వెల్లడించారు. కాగా ఇప్పటివరకు మొత్తం 2,976 మొబైల్ ఫోన్లు రూ. 4.75 కోట్లు చేయబడి, వివిధ జిల్లాలు, వివిధ రాష్ట్రాల్లో ఉన్న యూజర్ల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. దొంగిలించిన వస్తువులను కొనుగోలు చేయడం లేదా అమ్మడం నేరం. భారతీయ న్యాయ సంహిత (భానసం) సెక్షన్ 317ప్రకారంకేసు నమోదు అయి, మూడు సంవత్సరాల జైలుశిక్ష వరకూ శిక్ష విధించవచ్చుఅని వివరించారు.మొబైల్ పోయిన లేదా దొంగిలించబడిన వెంటనే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసి సిఈఐఆర్ పోర్టల్

- తరువాయి 2లో..

## దళితులను అణిచివేసిన జగన్‌మోహన్‌రెడ్డి

**- అంబేద్కర్,బాబుజగ్జీవన్ రామ్ విగ్రహాలు ఆవిష్కరించిన హెూం మంత్రి అనిత**





**ఇరగవరం,మేజర్‌న్యూస్ :** దళితులను లక్ష్యంగా చేసుకుని వారిపై దాడులకు పాల్పడిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదని రాష్ట్ర హెూంమంత్రి అనిత అన్నారు.డాక్టర్ సుధాకర్‌ని నడిరోడ్డుపై చిత్రహింసల కు గురి చేసి, ఎమ్మెల్యే అనంతబాబు డ్రైవర్ను చంపి డోర్ డెలివరీ చేశారని, వరప్రసాద్ అనే యువకుడిని ఇసుక కుంభకోణం గురించి ప్రశ్నించినందుకు సాక్షాత్తూ పోలీసు స్టేషన్లో కూర్చోబెట్టి శిరోముండనం చేసి ఇలా దళితులనే లక్ష్యంగా చేసుకుని సర్వనాశనం చేశారనిఆరోపించారు.మంగళవారంతణుకు నియోజ కవర్గంలోని తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల్లో పర్యటించిన ఆమెపలుఅభివృద్ధిపనులకు శంకుస్థాపన లు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇరగవరం మండలం కె.ఇల్లిందలపర్రు గ్రామంలో

- తరువాయి 2లో..

# పెద్దలకు ఊడిగం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**లింగపాలెం,మేజర్‌న్యూస్ :** పేదలకు పిడికెడు మెతుకులు పెడ్తోన్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని పాలకవర్గాలు కుట్ర చేస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ ఆరోపించారు. మంగళవారం నాడు లింగపాలెం మండలం అయ్యపరాజుగూడెం గ్రామంలో ఉపాధి హామీ కూలీల పని ప్రదేశాలను పర్యటించడం జరిగింది. పర్యటన సందర్భంగా మే 20 ఉపాధి పనులు బంద్ చేయాలని ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించి, పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు అప్పలస్వామి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ఉపాధి పథకాన్ని తిరిగి పోరాడి రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా మే 20న ఒక రోజు ఉపాధి హామీ పనులు బంద్ చేసి పేదల గొంతుక ప్రభుత్వాలకు వినిపిద్దామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెవిటి వాడు ముందు శంఖం ఊదినట్లుగా ఉపాధి కూలీల పట్ల వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. 20న బంద్ తో పాటు మండల



కేంద్రాలు, గ్రామ సచివాలయాల వద్ద నిరసన ప్రదర్శనలు, ధర్నాలు చేయాలన్నారు. వ్యవసాయ కార్మికులు,గ్రామీణ పేదలు పెద్ద సంఖ్యలో కార్యక్రమం పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు రాజశేఖర్ మెట్లు మధు, ఉషారాణి, అనిత,గోపి, జ్యోతి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను అభినందించిన గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం



**భీమవరం,మేజర్‌న్యూస్ :** రెడ్ క్రాస్ సేవలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఇటీవల రెడ్ క్రాస్ గోల్డ్ మెడల్ అందుకున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు,జిల్లాప్రధానకార్యదర్శి మిరి యాల లక్ష్మీనారాయణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జకరయ్యులు శాలువాతో సత్కరించి, చిత్ర పటాన్ని అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లా గ్రామ, రెవెన్యూ అధికారులు అందరూ కష్టపడి జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. జిల్లా అధ్యక్షులు రవీంద్ర రాజు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ స్ఫూర్తితో జిల్లా గ్రామ రెవెన్యూ అధికారులు అందరూ కష్టపడి జిల్లాకి మంచి పేరు తీసుకొస్తామన్నారు.ఈ సందర్భంలో భీమవరం డివిజన్ అధ్యక్షులు కెనడి, నరసాపురం డివిజన్ అధ్యక్షులు సత్తిబాబు, అత్తిలి మండల విఆర్‌ఓలు రామకృష్ణ, గోపికృష్ణ కుమార్ భీమవరం వీఆర్వోలు ప్రజ్యోతన, పార్వతి,విజయ, కిరణ్మయి, సుధారాణి, పాల్గొన్నారు.

## 10 మంది మాతృమూర్తులకు పాదాభివందనం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** మాతృ దినోత్సవ సందర్భంగా ఇన్నర్ వీల్ రోటరీ క్లబ్ ఆఫ్ జంగారెడ్డిగూడెం గోల్డ్ ఆధ్వర్యంలో పదిమంది మాతృమూర్తులకు పాదాభివందనం కార్యక్రమం నిర్వహించారు. జంగారెడ్డిగూడెంలోని శ్రీ మాధవి కంప్యూటర్ ఎంబ్రాయిడరీ టైలరింగ్ సెంటర్ నందు క్లబ్బు అధ్యక్షురాలు నాగ సూర్య మాధురి ఆధ్వర్యంలో కార్యక్రమంలో భాగంగా పిల్లలచే మాతృమూర్తులకు పాదాభివందనం కార్యక్రమం కన్నుల పండుగ నిర్వహించారు. క్లబ్ ఆధ్వర్యంలో మాతృమూర్తులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇన్నర్వీల్ రోటరీ క్లబ్ ఆఫ్ జంగారెడ్డిగూడెం గోల్డ్ కార్యదర్శి పద్మ జ్యోతి మాట్లాడుతూ ప్రతిరోజు మాతృ దినోత్సవం గా జీవితాలు ఉండాలని అన్నారు. మాతృ దినోత్సవం ఒక్క రోజుకే పరిమితం కాకూడదని మాధురి పేర్కొన్నారు. తొలుత సింధూర యుద్ధంలో మరణించిన భారత అమరవీరులకు నివాళు లు అర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర పిండి వంటలు అధినేత వెంకటలక్ష్మి, వాసవి వనితాకులపు జంగారెడ్డిగూడెం పూర్వ అధ్యక్షురాలు నూలు జ్యోతి సాయి లక్ష్మి, తెలుగు టీచర్ హరిప్రియ, పొట్లం యాప్ ప్రధాన ఉద్యోగస్తులు, కార్మికులను సన్మానించారు.

## దళితులను అణిచివేసిన జగన్‌మోహన్‌రెడ్డి

మొదటిపేజి తరువాయి

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహాలను ఆవిష్కరించిన మంత్రి అనిత అనంతరం మాట్లాడారు. దళితుల ఓట్లతో గెలిచానని చెప్పుకున్న జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత వారి పతనమే లక్ష్యంగా పని చేశారన్నారు. దళితురాలిని అయిన తనపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించిన ఘనత జగన్మోహన్‌రెడ్డి దన్నారు. టీడీఆర్ బాండ్ల కుంభకోణంలో ఎన్నో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీమంత్రి కారుమూరి వెంకటనాగేశ్వర రావు నియోజకవర్గ ప్రజల నుంచి ఛీత్కారాలు ఎదుర్కొన్నారని ఎద్దేవా చేశారు. స్వేచ్ఛ, సమానత్వం చూపించడానికి తానే ఒక మార్గదర్శిగా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ,పలువురు కూటమి నేతలు,దళిత నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్పోరేషన్‌లో కారుణ్య నియామకం





**ఏలూరు,మేజర్ న్యూస్ :** కారుణ్య నియామకంలో భాగంగా స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) విధులు నిర్వహిస్తూ మరణించిన అరవ సుష్మ కుమారి కుమారుడు గూడ దేవాశిష్ కిరణ్‌ను పార్కు గార్డెన్ గా నియమిస్తూ ఉత్తర్వులను అందచేశారు. అదేవిధంగా ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మరణించిన దుర్గాసి సుధాకర్ భార్య జాహ్నవికి 2 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెక్కును నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు,కమిషనర్ ఏ.భాను ప్రతాప్ అందజేశారు. ఈకార్యక్రమంలో అదనపు కమిషనర్ జి.చంద్రయ్య మేనేజర్ మూర్తి తదితరులు ఉన్నారు.

## ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలి

### - సైనికులను ప్రోత్సహిస్తూ అప్పల నాయుడు ఆధ్వర్యంలో పూజలు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** యావత్ ప్రపంచానికి పెనుముప్పుగా మారుతున్న ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాల్సిన అవసరం ఉందని ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు పేర్కొన్నారు. పాకిస్తాన్లోని ఉగ్రవాదులతో యుద్ధం చేస్తున్న భారత సైనికులకు ఆత్మస్థైర్యం కలిగించాలని కోరుతూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఏలూరులోని పోస్టల్ కాలనీలో వెలసిన శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో ఆర్టీసీ జోనల్ చైర్మన్,జనసేన ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా పూర్తి చేసి భారతదేశ కీర్తిని ఖ్యాతిని సైనికులు చాటాలని ఆయన ఆకాంక్షించారు. యుద్ధంలో పాల్గొంటున్న సైనికులకు ఆత్మస్థైర్యం కలిగేలా ప్రతి భారతీయుడు అండగా నిలవాలన్నారు. వారి మనోధైర్యానికి తోడు దైవబలం కూడా ఉండాలని, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వానికి అందరి ఆశీస్సులు కావాలని స్వామి వారిని ప్రార్థించారు. దేశ సైనికులకు మరింత ధైర్యాన్ని ఇచ్చేలా శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అనుగ్రహం ఉండాలని కోరుతూ ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు చేసినట్టు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, జనసేన నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, నాయకులు రెడ్డి గౌరీ శంకర్,వీరంకి పండు, రాపర్తి సూర్యనారాయణ, ఎట్రించి ధర్మేంద్ర,బోండా రాము నాయుడు, గొడవర్తి నవీన్, అచ్యుత్, దోసపర్తి రాజు, జనసేన రవి, తదితరులు పాల్గొన్నారు.

## మాక్ డ్రిల్ ద్వారా జరిగే నష్టాన్ని అరికట్టవచ్చు

మొదటిపేజి తరువాయి

గంధరగోళానికి గురికాకుండా త్వరగా స్పందించగలరన్నారు. మాక్ డ్రిల్స్ ద్వారా భవిష్యత్‌లో జరిగే నష్టాన్ని అరికట్టవచ్చున్నారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన మాక్ డ్రిల్స్ నిర్వహణ కార్యక్రమాన్ని కన్నులకు కట్టినట్లుగా సంబంధిత అధికారులు చూపించారు. అగ్నిమాపక సేవలు, ఎస్డిఆర్ఎఫ్, పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ, శిక్షణ పొందిన ఆపదమిత్ర వాలంటీర్లు,ఎన్ సిసి, విద్యుత్ శాఖ, తదితర బహుళవిభాగాలు మాక్ డ్రిల్స్ లో పాల్గొన్నాయి. ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది రక్షణ భద్రత కలిగివుండి ప్రభావిత భవనాల నుండి వ్యక్తులను రక్షించారు. సహాయక చర్యల్లో మెట్లు, నిచ్చెనలు ద్వారా గాయపడిన వారిని తీసుకువచ్చి తాత్కాలిక వైద్య శిబిరంలో ప్రథమ చికిత్స అందించి వెంటనే అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కలెక్టరేట్ పై అంతస్థులో అగ్నిప్రమాదం సంభవించింది మొదలు నిచ్చెన ఆసరాగా భవనంపైకి విపత్తు స్పందన సిబ్బంది చేరుకుని ప్రమాదంలో చిక్కుకున్నా వారిని క్రిందికి తీసుకువచ్చి తక్షణం వైద్య సహాయం అందించేందుకు 108 వాహనాలు ద్వారా ఆసుపత్రికి తరలించడం వంటి అంశాలను అగ్నిమాపక సిబ్బంది మాక్ డ్రిల్ చేశారు. ఈ కార్యక్రమాలను అన్నింటిని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి స్వయంగా పర్యవేక్షించారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, జిల్లా ఫైర్ ఆఫీసరు సిహెచ్. రత్నబాబు,3టౌన్‌సిఐ కోటేశ్వరరావు, ఎపిఇపిడిఎసిఎల్ ఎస్ఇ పి.సాల్మన్ రాజు,డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్ కుమార్, ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డా.రాజీవ్, సెట్ వెల్ సిఇఓ ప్రభాకర్,బి.సి. కార్పోరేషన్ ఈడి ఆర్.వి. నాగరాణి, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, తహశీల్దారు జి.శేషగిరి, కలెక్టరేట్ సిబ్బంది,ఎన్‌సిసి,ఎన్ఎస్ఎస్‌వాలంటీర్లు,పాల్గొన్నారు.

## నాటు తుపాకీ పేలి ముగ్గురు పక్షుల వేటగాళ్లకు తీవ్ర గాయాలు

మొదటిపేజి తరువాయి

ఎస్సై రాంబాబు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఎక్కువ సంఖ్యలో నాటు తుపాకీలతో పక్షులను వేటాడుతూ బెదిరిస్తున్నామని కట్టుకథలు చెప్పటం జరుగుచున్నవి. అనుమతులు లేనినాటు తుపాకీల వినియోగంపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## కలెక్టర్ నాగరాణికి రెడ్ క్రాస్ అవార్డు జిల్లా వాసులకు గర్వ కారణం

మొదటిపేజి తరువాయి

జిల్లాలో రెడ్‌క్రాస్ కాంపొనెంట్ బ్లడ్ సెంటర్‌ను ప్రారంభించడం, థాలసీమియా డే కేర్ సెంటర్ ప్రారంభించి రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులకు మెరుగైన చికిత్స అందేలా చేయటం వంటి ఎన్నో కార్యక్రమాల వల్ల కలెక్టర్ నాగరాణి అవార్డు పొందటం జిల్లా వాసులందరికీ గర్వకారణం అన్నారు. ఈఅవార్డుఆమె సేవాభావానికి, మానవతా కార్యక్రమాలపైన ఉన్న నిబద్ధతకు గుర్తింపుగా నిలుస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి వెంట బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కలిదిండి వినోద్ వర్మ పలువులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## రూ.71.28 లక్షల విలువైన 594 సెల్ ఫోన్లు రికవరీ

మొదటిపేజి తరువాయి

ద్వారా రిజిస్టర్ చేయాలన్నారు. సైబర్ నేరాల నివేదిక కోసం 1930కి కాల్ చేయండి లేదా cybercrime.gov.in సందర్శించాలని ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ కోరారు. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, ఏటీఎంలు,రైతుబజార్లలో అప్రమత్తంగా ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లలోని ముఖ్యమైన,గోప్యమైన సమాచారం బ్యాకప్ చేసి ఉంచాలనీ సూచించారు. ఫైండ్ మై డివైస్ పాస్‌వర్డ్ ప్రొటెక్షన్ వంటి భద్రతా ఫీచర్లు వినియోగించాలనీ ఎస్పీ తెలిపారు.

# జాబ్ కార్డులు పొందిన ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలి





- సానిగూడెంలో రూ.25 లక్షలతో కొత్త చెరువు త్రవ్వకం
- పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జాబ్ కార్డులు పొందిన ప్రతీ ఒక్కరికీ పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.దెందులూరు మండలం సానిగూడెం గ్రామంలో రూ.25లక్షలవ్యయంతో సాగునీటి అవసరాలకు ఉపయోగపడే 68 ఏకరాలు క్రొత్త చెరువు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. పనిచేసే ప్రదేశంలో కూలీలకు త్రాగునీరు, మజ్జిగ వంటివి అందించాలని, ఎండ దెబ్బ తగలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉదయం 6 గంటల నుండే పనులు ప్రారంభించి 10 లోపున పూర్తి అయ్యేలా చూడాలన్నారు.

130 మంది ఉపాధి హామీ శ్రామికులతో చేపట్టిన పనులలో మంగళవారం ఎంత మంది పనికి వచ్చారని మస్తరు షీటును పరిశీలించి నాలుగు మందిఎందుకు ఆబ్సెంటు అయ్యారని జిల్లాకలెక్టరు అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం సాయంత్రం పనులు చేపట్టాలన్నారు. పామాయిల్ కోతపనికి వెళ్ళారని బదులిచ్చారు. అక్కడ రోజుకి ఎంత కూలి వస్తుందని జిల్లాకలెక్టరు అడిగి తెలుసుకు న్నారు. అక్కడ రూ500 ఇస్తారని బదులిచ్చారు. పనులకు ఇబ్బంది ఏమైనా ఉన్నాయా,సమస్యలు ఉంటే తెలియజేయాలని, పనికి హాజరు కానివారికి మస్తరు వేసి డబ్బులు జమ చేస్తున్నారా ? డబ్బులు సకాలంలో జమ అవుతున్నాయా,ఉపాధి హామీపనులులేనప్పుడు వ్యవసాయ పనులకు వెళ్తారా అనేక ప్రశ్నలువేసి జిల్లాకలెక్టరు సమాధానాలను తెలుసుకున్నారు. అందరికీ చల్లనిత్రాగునీరు అందిస్తున్నారా అడగగానాలుగుటిన్నులుసిద్ధంగా ఉన్నాయని చెప్పగాఇవి సరిపోతాయా అనిఅడగగా సరిపోతా యని అవసరమైతే మరల తెప్పిస్తున్నారని చెప్పడంతో జిల్లా కలెక్టరు సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రథమ చికిత్స కిట్ ను పరిశీలించి వాటిలో ఏ మందులు ఉన్నాయో జిల్లా కలెక్టరు స్వయంగా పరిశీలించారు.

వేసవి దృష్ట్యా భోజనం,అల్పాహారం తినుటకు చలువరాతి పందిర్లను జిల్లా కలెక్టరు పరిశీలించారు.వడ దెబ్బ తగిలితే ఎలా గుర్తిస్తారని, ఏటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని అడిగి తెలుసుకుని ఉపాధిహామీ శ్రామికులకు పూర్తిస్థాయిలో జిల్లాకలెక్టరు అవగాహన కల్పించారు.ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్,ద్వామాపిడి కె.వి.సుబ్బారావు, తహాశీల్దారు బి.సుమతి, యంపిడివో కె.శ్రీదేవి,ఏపివో పి.ఫాతిమా, గ్రామ సర్పంచి సన్నిపల్లి రామకృష్ణ,పంచాయతీ కార్యదర్శి యన్.రవికిషోర్, మాజీగ్రామ సర్పంచియలమర్తి శ్రీనుబాబు,గ్రామ సచివాలయం,జాతీయ ఉపాధి హామీ టెక్నికల్‌సిబ్బంది,ఆశావర్కర్లు,గ్రామనాయకులు, ఉపాధిహామీ శ్రామికులు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితులలో ప్రాణాపాయం నుండి తప్పించుకునేలా అవగాహన




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** అత్యవసర పరిస్థితులలో ప్రాణాపాయం నుండి తప్పించుకునేలా ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు.స్థానికకలెక్టరేట్లో మంగళ వారం నిర్వహించిన 'మాక్‌డ్రిల్' అనంతరం పాత్రికేయులతో కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అత్యవసర, విపత్తు సమయాలలో ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ఎంతటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేలా ప్రజలు సంసిద్ధులుగా ఉండేలా,ప్రజలకు అవగాహన నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటువంటి మాక్ డ్రిల్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కాకినాడ నుండి వచ్చిన కేంద్ర విపత్తు నివారణ దళానికి చెందిన 25 మంది సభ్యులుకూడా ఈ మాక్ డ్రిల్ నిర్వహిం చడంలో సహకరించారన్నారు. జిల్లాలో తుఫానులు,వరదలు, వంటి విపత్తు పరిస్థితులను ఎదుర్కొనేందుకు 149 అంబులెన్స్ లు,4వేల మంది పారా మెడికల్ సిబ్బంది, 475 మంది ఎన్ సిసి వాలంటీర్లు, 8 ఫైర్ ఇంజన్లు,40 అగ్నిమాపక పరికరాలతో పాటు పోలీసు, రెవిన్యూ,ఫైర్, రాష్ట్ర విపత్తు నివారణసిబ్బంది ఉన్నారన్నారు. వీరందరితో మండలాలలో అత్యవసర పరిస్థితులలో ప్రాణాపాయం నుండి తప్పించుకోవడంపై 'మాక్ డ్రిల్స్' నిర్వహించి అవగాహన కలిగిస్తున్నామన్నారు. జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. విపత్తు సమయంలో ఆయా ప్రాంతాలలో 3 సార్లు సైరెన్ మోగించడం జరుగుతుందని, వెంటనే ప్రజలు సురక్షిత ప్రాంతాలలో తలదాచు కోవాలన్నారు.

# స్వామి మలై సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో పూజలు

- రక్త పాతం లేని విజయాన్ని అందించాలని దేవుణ్ణి కోరుకున్నాం
- శాసనసభ్యులు, రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్

**స్వామి మలై/తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్ :** భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ చర్చల అనంతరం కూడా మన దేశంపై పాకిస్తాన్ యుద్ధ నీతిని విస్మరించి దొంగదెబ్బ తీసేందుకు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో మన భారతీయ సైనికులకు వారి కుటుంబాలకు ఎటువంటి హాని కలగకుండా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. రక్తపాతం లేని విజయాన్ని భారత్ కైవసం చేయాలన్న ఆశతో ఆ దైవాన్ని వేడుకుంటున్నామని తాడేపల్లిగూడెం నుంచి స్వామి మలై, శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో పూజలు జరిపించి స్వామి వారి కి అభిషేకం అనంతరం బయటికి వచ్చి జాతీయ జెండా ఎగరవేసిన బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర విజయవంతంగా జరగాలన్న సంకల్పంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలమేరకు తమిళనాడులోని ఆరు షణ్ముఖ గుడులలో పూజలు చేస్తున్నామని తెలిపారు. ఏప్రిల్ 22వ తేదీన పెహల్గాంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు 26



మంది భారతీయులనుచంపి,భారత ఆడపడుచుల నుదుటన సింధూరాన్ని చెరిపినందుకుగాను ప్రధాని మోడీ తలపెట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలనిభగవంతుని ఆశీస్సులకొరకు పూజలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గురుజు సూరిబాబు, పై బోయిన రఘు, వీరన్న, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్, అడ్డగర్ల సురేష్, అడబాల మురళి, ఉభయగోదావరి జిల్లా కోఆర్డినేటర్ కసిరెడ్డి మధులత, మాజీ కౌన్సిలర్లు, పెంట రాజేశ్వరి, గుండుమోగుల పద్మప్రియ, అడపా జమున, గరగ విష్ణు ప్రియ, ముప్పిడి సూరి కుమారి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు రైలు నుండి జారిపడిన మహిళ మృతి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రమాదవశాత్తు రైలు నుండి జారిపడిన మహిళ చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన ఏలూరు ప్రభుత్వఆసుపత్రిలో మంగళవారం చోటుచేసుకుంది. తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలం కలకచర్ల గ్రామానికి చెందిన బి.కుమారి 40 గౌతమిఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తూ ఏలూరు రైల్వేస్టేషన్‌సమీపంలో రైలు నుండి జారి పడింది. చికిత్స నిమిత్తం ఆమెనుఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది.

## 14,15 తేదీలలో ధర్మాజీగూడెం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**లింగపాలెం,మేజర్‌న్యూస్ :**లింగపాలెం మండలం, ధర్మాజీ గూడెం సెక్షన్ పరిధిలో ఉన్న కొత్త 132 కెవి ధర్మాజీగూడెం సబ్ స్టేషన్ టవర్ లైన్ వర్క్ చేయటము కొరకు 14వ తేదీ బుధవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు,15వ తేదీ గురువారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడుతుంది. అందువల్ల 33/11 నరసన్నపాలెం సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న, నరసన్నపాలెం,బోగోలు,వెంకటాపురం,తిమ్మక్కపాలెం గ్రామాలు పరిసర ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడునని,కనుక వినియోగ దారులు గమనించి సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆపరేషన్ కె.ఎం.అంబేద్కర్ కోరారు.

# యువతులకు ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు



**ద్వారక తిరుమల,మేజర్‌న్యూస్:** స్థానికం సచివాలయ2 పరిధిలోని సంత మార్కెట్ అంగన్వాడి సెంటర్లో మంగళవారం ఉదయం కిశోర వికాసం 2.0 కార్యక్రమం నిర్వహించారు.సచివాలయ జిఎంఎస్ కే లక్ష్మీ సుజన పాల్గొని మాట్లాడుతూ బాలల హక్కుల రక్షణ ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు.ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ ఆఫెన్స్... ఫోక్సో 2012 చట్టం ముఖ్య ఉద్దేశం 18 సంవత్సరాల లోపు పిల్లలనుఅనగా ఆడపిల్లలు లేదా మగ పిల్లలను లైంగిక నేరాలు నుండి లైంగిక వేధింపుల నుండి అశ్లీల చిత్రాలు వాడుకోవడం నుండి రక్షించడం కొరకు ఏర్పాటు చేశారు. బాలల హక్కులు అనగా బాల్య వివాహ నిషేధ చటం 2006. బాల కార్మిక నిర్మూలన సవరణ చట్టం 2016. విద్యా హక్కు ఉచిత నిర్బంధ విద్య.. ఈ హక్కుల ద్వారా పిల్లల జీవితాన్ని మెరుగుపరచువచ్చు అని జిఎంఎస్‌కె సుజన వివరించారు.పిల్లలపై లైంగిక దాడి చేసిన వ్యక్తికి సెక్షన్(8) ప్రకారం 3 నుంచి 5 సంవత్సరాలు వరకు జైలు శిక్ష ,లైంగిక వేధింపులకు గురిచేసిన వ్యక్తికి సెక్షన్(12) ప్రకారం మూడు సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తారు. ఇటువంటివి ఏమైనా జరిగితే స్థానిక పోలీస్ స్టేషన్లో లేదా ప్రత్యేక బాలల పోలీస్ విభాగంలో సెక్షన్ 19 ప్రకారం రిపోర్ట్ చేయాలి అని తెలియజేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ మేరీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 20వ తేదీన అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.

## భర్తతో విభేదాలు నేపథ్యంలో భార్య ఆత్మహత్య

**ఏలూరు, మేజర్‌న్యూస్:** భార్యాభర్తల మధ్య నెలకొన్న విభేదంతో భార్య ఆత్మహత్యకు పాల్పడింది. జాలిపూడికి చెందిన చిన్న కొండకు నాగలక్ష్మి కి మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఎనిమిది నెలల చిన్నారి కలదు. వీరిద్దరి మధ్య సఖ్యత సరిగ్గా లేకపోవడంతో ఆమె పురుగు మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. చికిత్స పొందుతూ విజయవాడ ఆస్పత్రిలో మంగళవారం మృతి చెందింది ఏలూరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సత్ఫలితాలు ఇచ్చిన ధర్మారావు ఫౌండేషన్ ఉచిత డీఎస్సీ కోచింగ్

– 110 రోజులుగా ఉచిత శిక్షణ – అభ్యర్థుల్లో సంతృప్తి

– మంత్రి రామానాయుడు ఔధార్యం – నేడు ముగింపు సభ



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ ఉద్యోగార్దులకు డీఎస్సీ నోటిఫికేషన్ పడటం అనేది చిరకాల స్వప్నం. అలాంటి స్వప్నం కూటమి ప్రభుత్వం వచ్చాక సాకారం అవ్వటమే వారిని ఆనందంలో ముంచెత్తే అంశం.అది ఒక ఎత్తయితే డీఎస్సీ పరీక్షకు హాజరవ్వటం, దానికి ప్రిపేర్ అవటం, విజేతలు కావటం అభ్యర్థుల ముందున్న అసలైన సవాళ్లు.ఈ సవాళ్ల అధిగమించడానికి అభ్యర్థులు అష్టకష్టాలుపడుతుంటారు.ఆర్థిక ఇబ్బందులు, సుదూర ప్రాంతాలకు వెళ్లి శిక్షణ పొందడం, వంటి కనిపించని కష్టాలు అనేకం ఉంటాయి.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నేటి ఉభయ తెలుగు రాష్ట్రాలు రెండిటి లోను అవనిగడ్డ ప్రగతి ఉపాధ్యాయ ఉద్యోగ శిక్షణ సంస్థ లో శిక్షణ పొంది వేలమంది ఉపాధ్యాయులయ్యారు. పాలకొల్లు నియోజకవర్గానికి చెందిన కొందరు ఉపాధ్యాయ ఉద్యోగార్థులు మంత్రి నిమ్మల రామానాయుడును కలిసి అవనిగడ్డ ప్రగతికి పంపటానికి సిఫారసు చేయమని అడిగారు.శిక్షణకు అయ్యే ఖర్చులు,ఇతర కష్టసుఖాలు ఆయనకు వివరించారు.

**మంత్రి రామానాయుడుస్పందన అద్భుతం –** తన దగ్గరకు వచ్చి కష్ట సుఖాలు చెప్పిన ఉపాధ్యాయ ఉద్యోగార్థుల పది12 మందిని అడిగారు. మన పాలకొల్లు నియోజకవర్గంలోనూ పరిసర ప్రాంతాల్లోనూ ఎంతమంది డీఎస్సీ పరీక్షకు అటెండ్ అయ్యే వాళ్ళు ఉంటారని గణాంకాలు ఆరా తీశారు. సుమారు 800 మంది వరకు ఉంటారని వారు బదులిచ్చారు. మరి వారందరి పరిస్థితి ఏమిటి? అని అడిగారు. ఎక్కువమంది వెళ్లలేరు. ఇంటి దగ్గరే ఏదో చదువుకుంటారు అని చెప్పారు. దీనికి స్పందించిన మంత్రి రామానాయుడు వారిని పంపించేసి ఆమరుసటి రోజే విజయవాడ నుంచి అవనిగడ్డ ప్రగతి శిక్షణసంస్థకు నేరుగా వెళ్లి పరిస్థితిని వివరించి పాలకొల్లులో ప్రగతిఆధ్వర్యంలో డీఎస్సీ శిక్షణ కేంద్రం పెట్టాలని, అందుకు స్థానికంగా అయ్యే ఖర్చులు ధర్మారావు ఫౌండేషన్ భరిస్తుందని వారికి చెప్పి ఒప్పించారు. అందులో భాగంగానే 110 రోజుల కిందట పాలకొల్లులో తన తండ్రి పేరిట ఏర్పాటుచేసిన ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ శిక్షణ కేంద్రంను ఏర్పాటు చేశారు. అడిగింది పది మందైనా నియోజకవర్గం మొత్తం మీద 800 మంది దీనిలో శిక్షణ పొందారు.

**– మంత్రి రామానాయుడుకి జన్మంతా రుణపడి ఉంటాం –** డీఎస్సీ పరీక్షలో విజేతలు కావడానికి పూర్తి సన్నద్ధంగా, సంతృప్తిగా ఉన్నారు. దట్ ఇజ్ రామానాయుడు ఈ ఆనందం ఆయన చలవే అంటూ శిక్షణ పొందిన 800 మంది అభ్యర్థులు వారి కుటుంబ సభ్యులు కొనియాడుతున్నారు. మంత్రి రామానాయుడుకుజన్మంతారుణపడి ఉంటామని చెబుతున్నారు. శిక్షణ పూర్తి అయిన సందర్భంగా ఈనెల 14వ తేదీ ముగింపు సభ ఏర్పాటు చేశారు.

## ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం, పని దినాలు పెంచాలి



**పెంటపాడు,మేజర్‌న్యూస్ :** వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏడవ రోజు పెంటపాడు మండలంలోని యానాలవల్లి,మౌంజిపాడు, విప్పర్రు గ్రామాల్లో ఉపాధి హామీ చట్టం పరిరక్షణ యాత్ర నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం సిఐటియు పెంటపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన యాత్రలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిర్ల పుల్లారెడ్డి. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మరపట్ల దానయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, పని ప్రదేశాల్లో వెళ్లి ఉపాధి కూలీలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 20న కార్మికులు తమ చట్టాలు,పని భద్రత కోసం దేశవ్యాప్త సమ్మె చేద్దామని సూచించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఒక ప్రక్క వ్యవసాయపు పనులు క్రమేపీ తగ్గిపోతున్నాయి.

దేశ వ్యాప్తంగా 200రోజులు పనులు చూపించాలంటే కేంద్రం ప్రభుత్వం బడ్జెట్లో 4.60 లక్షల కోట్లు కేటాయించాలని కోరారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నిత్యవసర వస్తువులు ధరలకు అనుగుణంగా రోజు కూలి 600 రూపాయల ఇవ్వాలని అలాగే 200 రోజులు పని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెనగంటి దుర్గా ఉపాధి హామీ పథకం కూలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అతిగా మద్యం సేవించి డ్రైనేజీలో పడి వ్యక్తి మృతి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** మంగళవారం తెల్లవారుజామున డ్రైనేజీలో పడిమృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి వివరాలు లభించాయి.ఏలూరు రూరల్ మండలం మాదేపల్లి గ్రామానికి చెందిన వల్లూరు వెంకటేశ్వరరావు (52) తాపీ పనులు చేస్తూ జీవిస్తున్నాడు. మద్యానికి బానిసైన అతను సోమవారం ఏలూరు సత్యనారాయణ థియేటర్ వద్ద అతిగా మద్యం సేవించి ప్రక్కనే ఉన్న డ్రైనేజీలో పడి మృతి చెందాడు. మంగళవారం ఏలూరు వన్ టౌన్ ఎస్సై మదీనా భాష మృతుడి వివరాలు వెల్లడించారు

# 20న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

– పట్టణ జట్లు లాగుడు బండ్ల కార్మిక సంఘం (ఏఐటియుసి) ఆధ్వర్యంలో ప్రదర్శన



**ఏలూరు,మేజర్‌న్యూస్:** 1 టౌన్ మార్కెట్లో జలవాని సెంటర్ వద్ద ఏలూరు పట్టణ జట్లు లాగుడు బండ్ల కార్మికులు ఏఐటియుసి ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని మంగళవారం మెయిన్ మార్కెట్లో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరు పట్టణ జట్లు లాగుడు బండ్ల కార్మిక సంఘం అధ్యక్షులు, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వర రావు, జిల్లా నాయకులు పి కిషోర్, ఏలూరు ఏరియా కార్యదర్శి అప్పలరాజు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో నడుస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం స్వాతంత్ర్య పూర్వం నుండి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను పెట్టుబడిదారులు, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా 4 లేబర్ కోడ్ లుగా మార్చిందని అన్నారు. లేబర్ కోడ్లు పేరుతో కార్మికుల హక్కులను హరిస్తుందని విమర్శించారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్నిండుతున్నాయని అధిక ధరలను అరికట్టాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, రైతు ఆత్మహత్యలను నివారించాలని అన్నారు. బజారు జట్లు హమాలీ కార్మికులు, ఇతర అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఒక సమగ్ర చట్టాన్ని చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కోలా వెంకట భాస్కరరావు,ఏలూరు పట్టణ జట్లు బండ్ల కార్మిక సంఘం యూనియన్ నాయకులుసిరి సార్ల సోమేశ్వరరావు,పెచ్చేటి నూకరాజు, కరణం సురేష్, కంటపరెడ్డి భాస్కర, సుందరపు శ్రీను, గేదెల ఈశ్వరరావు,ఎంనాగరాజు పాల్గొన్నారు.

## ఆప్కాబ్ చైర్మన్ 'గన్ని'కి జెడ్పి చైర్‌పర్సన్ దంపతుల అభినందనలు



**భీమడోలు,మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఆప్కాబ్ చైర్మన్ ,ఏలూరు డిసిసిబి చైర్మన్‌గా జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులుని నియమించడంతో వారిని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్. రాష్ట్ర టీడీపీ లీగల్ సెల్ ఉపాధ్యక్షులు ఇద్పుగంటి శ్రీనివాస బాబు,టీడీపీ నాయకులు పామర్తి అచ్యుత్‌గౌడ్,కార్పొరేటర్ కలవకొల్లు సాంబ,వీరంకి చిరంజీవి,మైనేని దిలీప్‌పాల్గొన్నారు.

## బాలల హక్కులు సంరక్షణ, పోక్సో చట్టంపై అవగాహన



**ద్వారకతిరుమల, మేజర్ న్యూస్:** మండలంలోని యమ్ నాగులపల్లి గ్రామంలో మంగళవారం కిశోర బాలికల వికాసంపై జంగారెడ్డిగూడెం ప్రాజెక్టు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి సూపర్వైజర్ కె.మణి అధ్యక్షతన విద్యార్థినులకు గ్రామంలోని యువతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ మణి మాట్లాడుతూ బాలల హక్కులు సంరక్షణ పోక్స్ చట్టం గురించి అవగాహన కల్పించారు. ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ ఆ ఫ్రెండ్స్ స్పోర్ట్స్ 2012 సెప్టెంబర్ ముఖ్య ఉద్దేశం 18 సంవత్సరాల లోపు పిల్లలను అనగా ఆడపిల్లలు లేదా మగ పిల్లలను ప్లైన్ ఇక నేరాలు నుండి లైంగిక వేధింపుల నుండి అశ్లీల చిత్రాలు వాడుకోవటం నుండి రక్షించడం కొరకు ఏర్పాటు చేశారు. బాలల హక్కులు అనగా బాల్య వివాహము నిషేధ చట్టం 2006, బాల కార్మికుల నిర్మూలన సవరణ చట్టం 2016, విద్యా హక్కు ఉచిత నిర్బంధ విద్య ఈ ఆకుల ద్వారా పిల్లలు జీవితాన్ని మెరుగుపరచవచ్చునని. పిల్లలపై లైంగిక దాడిచేసిన వ్యక్తికి సెక్షన్ (8) ప్రకారం 3 నుంచి 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష, లైంగిక వేధింపులకు గురి చేసిన వ్యక్తికి సెక్షన్ (12) ప్రకారం మూడు సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తారు. ఇటువంటివి ఏమైనా జరిగితే స్థానిక పోలీస్ స్టేషన్ లేదా ప్రత్యేక బాలల పోలీస్ విభాగంలో సెక్షన్ 19 ప్రకారం రిపోర్ట్ చేయాలని మేరీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం సుజాత,అంగన్‌వాడీలు,ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.సి.యం చర్చిని ప్రారంభించిన ఎమ్మెల్యే రోషన్,బిషప్ జయరావు



**లింగపాలెం,మేజర్‌న్యూస్ :** లింగపాలెం మండలం తొమ్మండ్రుగూడెం లో నూతన ఆర్సియం చర్చిని మంగళవారం ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ ఏలూరు మేత్రానులు మహా ఘన పొలిమేర జయరావుతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బైబిల్ గ్రంథంలో దేవుని మందిరము అతి పవిత్రమైనదని అన్నారు. ఏసుక్రీస్తుని బోధనలను ఆయన శాంతి మార్గాన్ని కొని యాడారు .ఈ సందర్భంగా ఆర్సీఎం చర్చి పాస్టర్లు స్థానికులు ఎమ్మెల్యేకు బిషప్ గారికి ఘన స్వాగతం పలికారు. తదనంతరం బిషప్ తండ్రి గారు ప్రత్యేక ప్రార్థనలు చేయగా భక్తులు,మటకన్యలుకూటమినాయకులు అధికంలో పాల్గొన్నారు.

# మంత్రి పార్థసారథి కృషితో అభివృద్ధిపథంలో నూజివీడు పట్టణం





- సుమారు 8 కోట్లతో నూజివీడు పట్టణంలో పలు మౌలిక సదుపాయాలు
- రూ.30 కోట్లతో మామిడి మార్కెట్ యార్డ్ అభివృద్ధి

**నూజివీడు,మేజర్ న్యూస్ :** నూజివీడు నియోజకవర్గం అభివృద్ధికి రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి చిత్తశుద్దితో కృషిచేస్తున్నారు. గత ఎన్నికలలో తనను అభిమానించి అత్యధిక మెజారిటీతో గెలిపించిన నూజివీడు నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధిని కానుకగా ఇచ్చే బాధ్యతను మంత్రి తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల్లో మంత్రి కొలుసు పార్థసారధి చొరవతో నూజివీడు పట్టణంలో కొత్త అందాలు సంతరించుకున్నాయి. పట్టణ రూపురేఖలు పూర్తిగా మారుతున్నాయి, పట్టణ సుందరీకరణతో నూజివీడు పట్టణం నందనవనంలా రూపుదిద్దుకుంటుంది. సుమారు 8 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు, ఎన్నో సంవత్సరాలనుండి పెండింగులో ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కరించారు. ఎన్నో సంవత్సరాల నుండి పెండింగులో ఉన్న ట్రిపుల్ ఐటి కళాశాలలో మురిగినీటి కాలువ నిర్మాణ పనులు 3.75 కోట్ల రూపాయలతో చేపట్టారు.నియోజకవర్గంలో ఇప్పటికే సుమారు రూ.1.62 కోట్లతో కొన్ని అభివృద్ధి పనులు పూర్తికాగా, 15వ ఫైనాన్స్ పనులు సుమారు రూ,1.32.కోట్ల పనులు,ఇతర అభివృద్ధి పనులు సుమారు, రూ,81 లక్షల పనులు టెండర్లు పూర్తి అయ్యి పనులు ప్రారంభించవలసి ఉంది. పట్టణంలో చేత్త లోడింగ్,తరలించడం కోసం సుమారు, రూ,26 లక్షలతో జెసిబి .కొనుగోలు చేసి, వినియోగించేలా చర్యలు తీసుకున్నారు. రానున్న సీజన్లో సుమారు రూ,30 కోట్లతో మామిడి మార్కెట్ యార్డును అభివృద్ధి చేస్తున్నారు. త్వరలో కార్మిక,కర్షక కష్టాలు తీర్చడానికి పట్టణంలో ఇ,ఎస్,ఐ, సెంటర్‌ను ఏర్పాటుకు మంత్రి చర్యలు తీసుకుంటున్నారు. ఎమ్,ఆర్,అప్పారావు కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సుమారు రూ,50లక్షలు ఖర్చు చేశారు.

గత కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజి వ్యవస్థ లేక ఎన్నో ఇబ్బందులు పడ్డ ఎన్,టి,ఆర్, కాలనీలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పర్చారు. రానున్న కాలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రగతి పథంలో నిలుపుతానని మంత్రి పార్థసారథి చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న మంత్రి పార్థసారథి కి నూజివీడు నియోజకవర్గ ప్రజలు ఆనందంతో తమ హర్షాన్ని తెలియజేస్తున్నారు.

# రోటరీ క్లబ్ సేవలపై శాఖా గ్రంధాలయంలో అవగాహన




**నర్సాపురం, మేజర్ న్యూస్ :** ప్రథమ శ్రేణి శాఖ గ్రంధాలయంలో జరుగుతున్న వేసవిజ్ఞాన తరగతులలో మంగళవారం రోటరీ క్లబ్ దేశవ్యాప్తంగా చేస్తున్న సేవలపై విద్యార్థులకు వివరించారు. హాజరైన విద్యార్థుల చేత పుస్తకాలు చదివించడం, కథలు వినిపించడం జరిగింది. సలాదిరామారావు రిటైర్డ్ ఉద్యోగి ఎల్ఐసి ,ఎక్స్ ఆర్మీ రిసోర్స్ పర్సన్ గా పాల్గొని పిల్లలకు మోటివేషనల్ క్లాస్ లో శిక్షణ,ఇండియన్ రైల్వేస్ వందే భారత్ విమానాశ్రయం గురించి వాటి ద్వారా ప్రజలకు కలిగే ఉపయోగాలు గురించి వివరించారు . సిఆర్పి రావి కృపారావు పిల్లలకు తెలుగు ఇంగ్లీషులో మంచి చేవ్రాత గురించి శిక్షణ ఇచ్చారు. సిహెచ్ శ్రీనివాస్ స్కూల్ అసిస్టెంట్ చిత్రలేఖనంలో శిక్షణ, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సత్యవతి, ఆత్మూరి రమ పాల్గొని రోటరీ సేవలు గురించి వివరించారు. పిల్లలంతా మంచి ఉన్నతమైన విద్యనుఅభ్యసించి, దేశ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఆత్మూరిరమ సంజూస్ డాన్స్ ఇన్స్టిట్యూట్ నుండి సంగీతం, డాన్స్ క్లాసులు త్వరలోనే నిర్వహిస్తామన్నారు. గ్రంధాల య అభివృద్ధి కమిటీ సభ్యులు మట్ట సుధీర్ మోహన్ భట్టిప్రోలు సత్యనారాయణ, ప్రవీణ్, మాధవ రాజుసూర్యం బాబు తదితరులు పాల్గొన్నారు.గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజే ఎస్ ఎల్ కుమారి పర్యవేక్షించారు.

---

# రైతుల మనోభావాలు దెబ్బతీస్తున్న సహకార సంఘం అధికారులు

- పరపతికి భంగం కలిగించేందుకే ప్రకటనలు చేస్తున్నారని రైతుల ఆరోపణ



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** జీలుగుమిల్లి సహకార సంఘం అధికారులు రైతుల పాలిట కక్షపూరితంగా వ్యవహరిస్తున్న తీరు పలు విమర్శలకు తావిస్తోంది. సహకార సంఘంలో అప్పు చెల్లించాల్సిన రైతులు వందల్లో ఉన్నప్పటికీ గ్రామంలో ఒక కుటుంబాన్ని మైక్ ప్రచారం ద్వారా అవమానపరిచేలా ప్రచారం చేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. వివరాల్లో వెళితే జీలుగుమిల్లి సహకార సంఘంలో బకాయిలు ఉన్నాయంటూ ఒక కుటుంబానికి చెందిన పదిమంది రైతుల పేర్లతో గ్రామంలో ప్రచారం చేయడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత 30 సంవత్సరాలుగా రైతులు రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించలేని సుమారు 169 మంది రైతులు ఉన్నారని అధికారులు వెల్లడిస్తున్నారు. బకాయిలు చెల్లించమని సదరు రైతులను అడగకుండా గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన పదిమంది రైతుల పేర్లు పాంప్లెట్ లో ముద్రించి మైక్ ప్రచారం లో వారి పేర్లు మాత్రమే చదువుతూ సొసైటీ పరిధిలోని గ్రామాలలో ప్రచారం చేయించడం ఇది కక్ష సాధింపు చర్యేనని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ సహకార సంఘంలో పనిచేస్తున్న అధికారుల బంధువులకు బకాయిలు ఉన్నప్పటికీ వారి పేర్లను వెల్లడించకపోవడంపై సొసైటీ అధికారులు తీరుపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సహకార సంఘాలను నిర్వీర్యం చేయడం కోసమే అధికారులు ఇటువంటి దుశ్చర్యకు పాల్పడుతున్నట్లు వాపోతున్నారు. ఉద్యోగం పొందినప్పటినుండి పదవీ విరమణ చేసేవరకు ఇక్కడ సిబ్బంది ఇదే కార్యాలయంలో విధులు నిర్వహించడం వలన రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానికంగా ఉన్న అధికారులు ఇలానే ప్రవర్తిస్తే రుణాలు పొందే రైతులంతా మనోభావాలు దెబ్బతిని ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మైక్ ప్రచారం ద్వారా తమ మనోభావాలను దెబ్బతీసిన సంఘటనపై ఉన్నతాధికారులు విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ఎయిడ్స్ నియంత్రణపై జానపద కళాజాత బృందం ప్రదర్శన



**పోలవరం,మేజర్ న్యూస్** పోలవరం మండల కేంద్రంలో స్థానిక బస్ షెల్టర్ వద్ద ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జానపద కళాజాత బృందం మంగళవారం ఎయిడ్స్ నియంత్రణపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాటలు మాటల రూపకంలో ఎయిడ్స్ వ్యాధి నివారణ తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జానపద కళాకారులు కళా కృష్ణ, యడ్ల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జానపద కళాకారులు మాట్లాడుతూ జిల్లాలో 17 ప్రాంతాల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి ఎయిడ్స్ పైఅవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కళా ప్రదర్శన ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## దేశవ్యాప్త సమ్మెపై విస్తృత ప్రచారం



**నరసాపురంరూరల్, మేజర్ న్యూస్ :** ఈ నెల 20వ తేదీన కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని, సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యోగ,కార్మిక వర్గంలో విస్తృ స్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నారు . మంగళవారంచిట్టవరం గ్రామంలో భారత్ లక్ష్మీ నడా ఆగ్రో ఫీడ్ ఫ్యాక్టరీ వద్ద కార్మికులతో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ,కార్మికుల హక్కులను హరించి వేస్తున్నాయన్నారు. స్వాతంత్రానికి ముందు బ్రిటిష్ ప్రభుత్వంతో భారత్ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 40 రకాల కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం లెబర్ కొడ్స్ నిర్వీర్యం చెసి కార్మీక హక్కులను హరి స్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన లేబర్ కోడ్స్ ను తక్షణం రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కోడి లక్ష్మణ్, కొరాడి బద్రి, హరి గంగాధర్, పెద్దిరాజు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనం రోజుకు రూ.600లు ఇవ్వాలి : మండల కార్యదర్శి సుధాకర్



**యలమంచిలి,మేజర్‌న్యూస్ :** జాతి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం రోజుకు రూ.600 లు ఇవ్వాలని సిఐటియు యలమంచిలి మండల కార్యదర్శి దేవ సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఇలపకుర్రుగ్రామంలో పనిచేస్తున్న ఉపాధి కార్మికుల సమస్యలను మంగళవారం సి.ఐ.టి.యు నేత సుధాకర్ స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈమండుటెండలలో పనిచేస్తున్న కూలీలకు కనీసం మంచినీళ్లు అందించే సదుపాయం కల్పించాలన్నారు. ఉపాధి కూలీలకు అవసరమైన పార,గడ్డ పర్ర కత్తిలాంటి పనిముట్లు సమకూర్చాలని కోరారు. ఈనెల 20వ తేదీన ఉపాధి కూలీల సమస్యలపై జరుగనున్న సమ్మెను జయప్రదం చేయాలని ఉపాధి కార్మికులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు శ్రీనివాసరావు జాను, రూతమ్మా ,మార్తమ్మ ,చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన త్రాగనీరు అందించడమే లక్ష్యం

- గృహ వినియోగ,ఆక్వా వ్యర్థ జలాలు పంట కాల్వలోకి వదిలితే కఠిన చర్యలు
- నేడు నా పుట్టినరోజుకు పెన్నులు,పెన్సిళ్లు,నోట్ పుస్తకాలు మాత్రమే తీసుకురావాలి
- డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు



**ఉండి,మేజర్‌న్యూస్ :** ఎన్నో సంవత్సరాలుగా ప్రక్షాళనకు నోచుకోని త్రాగునీటి, మురుగునీరు కాలవల ప్రక్షాళన నీటిపారుదలశాఖ ఆధ్వర్యంలో డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ తోట ఫణి బాబు అధ్యక్షతన ప్రక్షాళన చేయడం మొదలు పెట్టారని దానికి ప్రజలు,ఆక్వా రైతులు స్వచ్ఛందంగా సహకరించాలని డిప్యూటీ స్పీకర్ ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. మంగళవారం ఉండి నీటిపారుదల శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కాల్వల ప్రక్షాళనలేక ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రజలందరికీ స్వచ్ఛమైన త్రాగునీరు, రైతులకు సాగునీరు అందించాలని లక్ష్యంతో కాలువల ప్రక్షాళన చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఆక్వా రైతులు, కాలవ గట్ల వెంబడి ఉన్న ఇళ్ల ప్రజలు వ్యర్థ జలాలను త్రాగునీటి కాలువలోకి వదులుతున్నారని ఇకనైనా ఇటువంటి చర్యలు మానుకొని అధికారులకు సహకరించాలని లేనిపక్షంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

**- నాపై వైసిపి తప్పుడు కేసు - అందుకే ప్రభుత్వాన్ని పారద్రోలాం -**

గత ప్రభుత్వం నాపై మే 14వ తేదీన 2022 సంవత్సరంలో దేశద్రోహం కేసు పెట్టడం జరిగిందని, నాకు జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరించడం ద్వారా ఆ ప్రభుత్వాన్ని పారద్రోలడం జరిగిందని, బుధవారం నా పుట్టినరోజు వేడుకలు పెదమిరం పుంత రోడ్డు లోని రాధాకృష్ణ కన్వర్షన్ హాల్లో జరుగుతాయని తెలిపారు.ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఆహ్వానిస్తున్నానని పుట్టినరోజు వేడుకలకు వచ్చే నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పూల బొకేలు కాకుండా పెన్నులు, పెన్సిల్స్,నోట్ బుక్స్ తీసుకువస్తే వాటిని విద్యార్థులకు అందజేయడం జరుగుతుంద ని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ తోట ఫణి బాబు, వైస్ చైర్మన్ మంతెన సాయిలచ్చిరాజు, టిడిపి సీనియర్ నాయకుడు కొత్తపల్లి నాగరాజు,ఉండి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కన్నేగంటి రూత్ కళ, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు యడవల్లి వెంకటేశ్వరరావు, కమతం బెనర్జీ, గురుగు బెల్లి వెంకట సత్యనారాయణ, బురిడి సురేష్ బాబు,ఉండి పంచాయతీ కార్యదర్శి అనిల్, నీటి పారుదల శాఖ ఇంజనీరింగ్ సిబ్బంది, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్‌ను కలిసిన కొల్లు పెద్దిరాజు



**నరసాపురం,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారుల, సహకార సంఘాల సమాఖ్య చైర్మెన్ గా ఎన్నికైన,పట్టణానికి చెందిన కొల్లు పెద్దిరాజు రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ను మంగళవారం ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి, పుష్ప గుచ్ఛం అందజేసారు. ఈ సందర్భంగా విప్ నాయకర్ కొల్లు పెద్దిరాజుకు అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ పదవి కొల్లు పెద్దిరాజుకి దక్కడం అభినందనీయమని అన్నారు. అందరూ కలిసి కట్టుగా, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని,రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపడానికి తమ వంతు కృషి చేయాలని అన్నారు. అనంతరం శాలువాతో ఎమ్మెల్యే నాయకర్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో కొప్పాడనరేష్, సంగాని రాజు,పోతబత్తుల శ్రీను,మల్లాడి శ్రీను,మల్లాడి బాలు,కొప్పాడ అనంత, పెమ్మాడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నికి రెండు పూరిల్లు దగ్ధం



**కుక్కునూర్,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బర్లమడుగు గ్రామంలో నివసిస్తున్న రేసు రాజులు సోయం బుల్లెమ్మ వీరు ఇద్దరు పూరిలు అగ్ని ప్రమాదానికి గురి కావడం అకస్మాత్తుగా మంటలు రేగి రెండు తాటాకు ఇల్లు లు అగ్నికి ఆహుతి కావటంతో ఆ విషయాన్ని తెలుసుకున్న వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు తాండ్ర రాజేష్ స్థానిక సర్పంచ్ బరపాటి వెంకటేశ్వర్లు ఆ రెండు కుటుంబాలను పరామర్శించి తక్షణ సహాయం కింద 5000 రూపాయలు బాధితులకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి





**పెదవేగి, మేజర్ న్యూస్:** పెదవేగి మండలం అమ్మపాలెం సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓవ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పెదవేగి ఎస్ఐ కె.రామకృష్ణ తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. పెదవేగి మండలం భోగాపురం గ్రామానికి చెందిన మట్లా నాగరాజు మంగళవారం ఉదయం 5గంటల సమయంలో గ్రామం సమీపంలో జాతీయ రహదారి సర్వీసు రోడ్డులో వెళ్తున్నాడు. అదే సమయంలో వెనుకనుంచి వచ్చిన ట్రాక్టర్ అదుపు తప్పి అతనిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మట్టా నాగరాజు(36) అక్కడికక్కడే మృతిచెందాడు. దీనిపై అమ్మ పాలెం వీఆర్వో శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. మృతుడు నాగరాజుకు భార్య 4 ,5 తరగతులు చదువుతున్న ఇద్దరు కుమారులు ఉన్నారు.

**- పాడే మోసిన ఎమ్మెల్యే చింతమనేని -**నాగరాజు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చి ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే బలమని, వారి కుటుంబాలకు కష్టమొచ్చినప్పుడు అండగా నిలుస్తామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. కష్టాల్లో ఉన్న కార్యకర్తల కుటుంబాలకు అన్నివిధాల ఆదుకుంటామని ఆయన తెలిపారు. పెదవేగి మండలం భోగాపురం గ్రామానికి చెందిన మట్లా నాగరాజు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు అన్న సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే చింతమనేని మృతదేహానికి నివాసలర్పించి,బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరు నాగిరాజు మృతదేహాన్ని స్మశానవాటిక వరకు మోసి, కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మాట్లా నాగరాజు తండ్రి బాలయ్య గ్రామ సర్పంచిగా గ్రామాభివృద్ధికి ఎంతో కృషిచేశారన్నారు. పార్టీ ఆవిర్భావంనుంచి పార్టీ అభివృద్ధికి చేసిన సేవ యంతో ఉందని ఆయన చెప్పారు. అలాంటి వ్యక్తి కునూరుడు నాగరాజు తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ ప్రజల మనస్సుల్లో నిలిచాడని నాగరాజు మృతిచెందాడన్న నిజాన్ని నమ్మలేకుండా ఇన్నామని,ఎంత చేసినా నాగరాజు మృతి ఆ కుటుంబానికి తీర్చలేని లోటని, అతని కుటుంబానికి పార్టీ మొత్తం అండగా నిలుస్తుందని ప్రభాకర్ భరోసా ఇచ్చారు. పార్టీ గ్రామా అధ్యక్షుడిగా నాగరాజు చేసిన సేవకు గుర్తుగా అతని మృతదేహంపై టీడీపీ జండా కప్పి గ్రామంలో ఊరేగించి, అనంతరం స్మశానవాటికకు తరలించి, అంత్యక్రియలు నిర్వహించారు, నాగనాజు మృతితో గ్రామంలో మొత్తం విషాదం నెలకొంది. పార్టీలకు అతీతంగా ప్రజలు అతని అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా




**నరసాపురం,మేజర్ న్యూస్ :** సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చెయ్యాలని డబ్బులు చెల్లించాలని కోరుతూ మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలు రైస్ మిల్లర్స్ టార్గెట్ పూర్తయ్యాయని కొనుగోలు చేయలేమని చెబుతున్నారు .ఇది సరైన పద్ధతి కాదు ,అకాల వర్షాల వల్ల తేమ శాతం పెరిగి రైతులు ఇప్పటికే నష్టపోయి ఉన్నారని అన్నారు. మిల్లర్స్ దోపిడీని అరికట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ఆర్డీవో కార్యాలయం పరిపాలన అధికారి సి.హెచ్ పెద్దిరాజు కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జల్లి రామ్మోహన్రావు, మండల కమిటీ సభ్యులు తెలగంశెట్టి సత్యనారాయణ, గుత్తుల శ్రీరామచంద్రుడు, కౌరు శ్రీనివాస్, గుబ్బల నాగేశ్వరరావు, తిరుమణి సత్యనారాయణ, దొంగ భాస్కరరావు, దిడ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా కట్టా మధు (నాని)





**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** బుట్టాయిగూడెం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా మధు( నాని) కట్టా నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో మండల విలేకరుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా నూకల క్రాంతి కుమార్, మండల అధ్యక్షులుగా కట్ట మధు ( నాని), ఉపాధ్యక్షులుగా మర్రి రమేష్, కార్యదర్శిగా అందుగుల నానాజీ రావు, జాయింట్ సెక్రటరీగా నడపాల సోమరాజు,ట్రెజరర్ గా నిట్ట రవీంద్రబాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మర్రి శ్రీనివాస రావు, దండా బత్తుల పణి కుమార్, చింతపల్లి వెంకటేశ్వరరావు, సరియం రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## నేడు ప్రజల అవగాహనకు బస్టాండ్ ప్రాంగణంలో 'మాక్ డ్రిల్'



**భీమవరం,మేజర్న్యూస్ :** అత్యవసర, విపత్తు సమయాలలో ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ఎంతటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేలా ప్రజలను సంసిద్ధులను చేసేందుకు అవగాహన నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భీమవరం కొత్త బస్టాండ్ ప్రాంగణంలో మే 14 ఉదయం 9.30 గంటలకు మాక్ డ్రిల్స్ నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. కేంద్ర విపత్తు నివారణ దళానికి చెందిన సభ్యులు కూడా ఈ మాక్ డ్రిల్ లో పాల్గొంటారన్నారు. జిల్లాలో తుఫానులు,వరదలు వంటి విపత్తు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఏర్పాటుచేసిన మాక్ డ్రిల్ కార్యక్రమంలో పోలీసు, రెవిన్యూ,ఫైర్, ఆర్టీసీ,వైద్య శాఖ, విద్యుత్ శాఖ, రాష్ట్ర విపత్తు నివారణ, సిబ్బంది పాల్గొననున్నట్లు తెలిపారు.

# జిల్లాలో ఆప్షన్ -3 ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

**– అధికారులకు జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశం**



**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేదలకు నిర్మించి ఇచ్చే గృహాలలో ఆప్షన్ -3 క్యాటగిరికి సంబంధించి గృహ నిర్మాణాలపై కాంట్రాక్టర్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ లబ్ధిదారులలో గృహ నిర్మాణము చేసుకోలేని వారికి ప్రభుత్వ ఇల్లు కట్టించి ఇచ్చేలా ఆప్షన్-3 క్యాటగిరిలో జిల్లాలో 6,960 గృహములు చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ ఇళ్ల నిర్మాణం పనులు తీసుకున్న 49 మంది కాంట్రాక్టర్లు గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ గృహముల నిర్మాణంలో జాప్యం చేసిన అజయ్ వెంచర్స్ కు సంబంధించిన ముగ్గురు కాంట్రాక్టర్లకు, సరిగా ప్రగతి సాధించని వారికి నోటీసులు జారీ చేసి గృహములు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారిని ఆదేశించారు . జిల్లాలో 6,960 గృహములకు గాను 894 గృహములు పూర్తి అయినవని అన్నారు. స్లాబ్ పూర్తి అయిన 373 గృహములకు సంబంధించి ప్లాస్టింగ్, ఫ్లోరింగ్, తలుపులు, మరుగుదొడ్లు, పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని గృహనిర్మాణశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో గృహ నిర్మాణ శాఖ చేపట్టిన 9,107 గృహములు మే నెల ఆఖరి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు 3,487 మాత్రమే పూర్తి అయినవని ఇంకా పూర్తి చేయవలసిన 5,620 గృహములు నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలన్నారు. ఎన్.ఆర్.జి.ఎస్ పేమెంట్లు త్వరితగతిన మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని డ్వామా పిడిని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చియ్య, డ్వామా పిడి కె. సి హెచ్ అప్పారావు, గృహ నిర్మాణ శాఖ డిఈలు, ఏఈలు, కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ సేవలకు 9552300009 నెంబర్



**– ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ నాగరాణి**

**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు మంగళవారం జిల్లా కలెక్టర్ 'మనమిత్ర' స్టాండిలను మండలాలు వారీగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రభుత్వ ధ్రువపత్రాలన్నీ వాట్సాప్ ద్వారానే ప్రజలు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర (వాట్సాప్ గవర్నెన్స్) ను అందుబాటులో తీసుకురావడం జరిగింది అన్నారు. తొలి విడత పెద్ద మొత్తంలో సేవలను వాట్సప్ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. సర్టిఫికెట్ల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు రాకుండానే, మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ లో అప్లై చేసుకోవచ్చు అని అన్నారు. సమాచార గోప్యత, వేగంగా సేవలందించేందుకు జనరేట్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ ద్వారా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ పనిచేస్తుందన్నారు. దేవదాయ, రెవెన్యూ, మున్సిపల్, తదితర శాఖలలో చెల్లింపులు, జనన, మరణాల ధ్రువీకరణ పత్రాలు, ట్రేడ్ లైసెన్సులు, వివిధ రకాల ధ్రువపత్రాలు జారీ సేవలు పొందవచ్చు అన్నారు. జిల్లాలోని గ్రామ, వార్డు సచివాలయాలకు,ఎంపీడీవో కార్యాలయాలకు, మున్సిపాలిటీలకు 'మనమిత్ర' స్టాండిలను అందజేయడం జరిగిందన్నారు. ప్రజలకు స్పష్టంగా కనిపించేలా 'మనమిత్ర' స్టాండిలను ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి వై.దోసి రెడ్డి, వివిధ మండలాల ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల సిబ్బంది, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# నాటుసారాతో అన్నీ అనార్థాలే ...
# నిర్మూలనకు నవోదయం 2.0





**– నేరాలకు సంబంధించి 14405 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేయండి**

**– నాటు సారాకు దూరంగా ఉన్నవారికి ప్రత్యామ్నాయ ఉపాధి**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** సారాను పూర్తిస్థాయిలో నిర్మూలించి జిల్లాను నాటు సారాయి రహితంగా తీర్చిదిద్దేందుకు ఎక్సైజ్ అధికారులు,సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ఎక్సైజ్ డిసి బి. శ్రీలతతో కలిసి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి నవోదయం (నాటు సారా నిర్మూలన) కార్యక్రమం ప్రగతి, నాటు సారా వల్ల కలిగే అనర్థాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్రాన్ని సారా రహితంగా మార్చాలని ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించి లక్ష్యాన్ని నిర్దేశించిందన్నారు. సారా తయారీ, విక్రయాలతో జీవనం సాగించేవారు ఇకపై ఆపనులు మానుకోవాలని సూచించారు. నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా అర్హులైన వారికి ప్రత్యామ్నాయంగా గొర్రెలు, ఆవులు పట్టించి ఇవ్వడం, దుకాణాలు, తదితర పనులతో ఉపాధిపొందేలా బ్యాంకు రుణాలు ఇప్పించేందుకు సహకరించడం జరుగుతుందన్నారు. సారా తయారీ, రవాణా విక్రయాలు కొనసాగించేవారిపై ఇకపై కఠిన చర్యలు ఉంటాయని, తొలుత తహశీల్దారు వద్ద రూ.1లక్ష పూచీకత్తుతో బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు. తర్వాత ఏడాది పాటు బెయిల్ రాకుండా పిడి యాక్ట్ నమోదు అవుతుందన్నారు. ఎక్కడైనా నాటుసారా తయారుచేసినా, రవాణా చేసినా, నిల్వచేసినా, అమ్మకాలు జరిపినా 14405 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేయవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. సంబంధిత టోల్ ఫ్రీ నెంబర్ ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బి.శ్రీలత మాట్లాడుతూ జిల్లాలో సారాయి ఉనికి కలిగి ఉందని గుర్తించబడిన 142 గ్రామాల్లో ఇప్పటికే 113 గ్రామాల్లో నాటు సారాయి నిర్మూలించడం జరిగిందన్నారు. జిల్లా మద్య నిషేధ అబార్కి అధికారి ఏ.ఆవులయ్య, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ నాగ ప్రభు కుమార్,అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పాండురంగా రావు, సిఐ లు రమేష్, ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిబిఎస్‌సి 10 పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన వై.మోక్షజ్ఞ



**విజయవాడ/ఏలూరు,మేజర్ న్యూస్ :** విజయవాడ పడమటలోని ఎన్ ఎస్ట్ మాథ్యూ పబ్లిక్ స్కూల్‌కు చెందిన విద్యార్థి వై.మోక్షజ్ఞ 2025 సంవత్సరపు సిబిఎస్‌సి 10వ తరగతి పరీక్షల్లో అద్భుతమైన విజయాన్ని సాధించి అన్ని విషయాల్లో అత్యుత్తమ మార్కులు పొందాడు. సెప్టెంబర్ 8,2010న జన్మించిన మోక్షజ్ఞ, సమర్థమైన కుటుంబాన్ని పొందాడు. ఆయన తండ్రి డా.వై.శ్రీనివాసరావు, ఏలూరులో అదనపు జిల్లా,సెషన్స్ జడ్జిగా పనిచేస్తున్నారు. ఆయన తల్లి వై.మాధవి ప్రోత్సాహకంగా ఆయనకు మద్దతు అందిస్తున్నారు. ఆయన సాధన,కృషి ,శ్రమను మాత్రమే కాకుండా, తన తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని కూడా ప్రతిబింబిస్తుందని పలువురు పేర్కొన్నారు. ఇంగ్లీష్ భాష, సాహిత్యంలో 96,తెలుగు 80,గణితంలో 71,శాస్త్రంలో 62,సామాజిక శాస్త్రంలో 83,సమాచార సాంకేతికతలో 86 మార్కులు సాధించి,మోక్షజ్ఞ యువ విద్యార్థుల సామర్థ్యాన్ని ప్రతిబింబించాడు.

# క్రియా శీలక వాలంటీర్లకు జనసేన సభ్యత్వ కిట్లు





**ఏలూరు,మేజర్‌న్యూస్:** జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మంగళవారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం సిబ్బంది ఐటీ టీమ్ సభ్యులు కొలవ ప్రసాద్ ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడుకి ఇటీవల నమోదు చేసిన 8884 జనసేన పార్టీ సభ్యత్వ కార్డుల కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి పార్టీ క్రియాశీలక వాలంటీర్ల ద్వారా కార్డులు పంపిణీ చేస్తామన్నారు. దేశ రాజకీయ పార్టీల చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా కార్యకర్తల కుటుంబాలకు భరోసా అందించేందుకు జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక కార్యక్రమాన్ని చేపట్టారనిఆయనతెలిపారు. క్రియాశీలక సభ్యత్వంతో కార్యకర్తలకు వారి కుటుంబాలకు భరోసా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రియాశీలక వాలంటీర్లు, జనసేన పార్టీ జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు,జనసేన నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# సీబీఎస్ఈలో ఆగిరిపల్లి చిన్నారుల ప్రతిభ







**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన సీబీఎస్ఈ పదవ తరగతి ఫలితాలలో ఆగిరిపల్లి చిన్నారులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. నూజివీడులోని కుమార్ పబ్లిక్ స్కూల్ లో విద్యాభ్యాసం చేసిన విద్యార్థులు ఫలితాలలో తమ సత్తా చాటారు. ఆగిరిపల్లి కి చెందిన దాసరి వెంకట సుబ్బారావునిశాంత్ (483),తవ్వా మోహన కృష్ణ అనిరుద్ (471),యాదల తేనేష్ (461) మార్కులు సాధించారు. నూజివీడు బిస్ స్కూల్లో విద్యాభ్యాసం చేస్తూ 10 పరీక్షలు రాసిన ఆగిరిపల్లి విద్యార్థి దేశబోయిన తేజస్విన్(455), నవోదయ పాఠశాలలో పరీక్ష రాసిన బెక్కం శివ నాగ ప్రశాంత్ (460) సాధించాడు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల పలువురు విద్యార్థులను, పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.

# రూ.29 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులు

– ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు



**ఉండి,మేజర్ న్యూస్ :** ఉండి మండలం ఉనుదుర్రు గ్రామంలో 29 లక్షల వ్యయంతో మెయిన్ పంట కాలువ నుంచి మంచినీటి పైప్ లైన్, పంపు హౌస్, సిసి రోడ్డు, ఆరోగ్య సేవ కేంద్రం ను మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఉప సభాపతి ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు ప్రారంభించారు. ఈసందర్భంగా రఘురాం కృష్ణంరాజు మాట్లాడుతూ. ఉండి నియోజకవర్గంలో త్రాగునీరు సమస్య సంపూర్ణంగా పరిష్కారం చేస్తానని ప్యూరిఫైయర్ వాటర్ మించి త్రాగునీరు అందిస్తానని ప్రజల ఆరోగ్యమే నాకు ముఖ్యమని, అందుకు రైతులు ప్రజలు సహకరించాలని వారు అన్నారు. ఆక్వా రైతులు మురుకు కాలువలోకి వదలవలసిన చెరువులో నీరు పంట బోదుల్లోకి వదులుతున్నారని దానివల్ల ఆ నీరు పంట కాలువాల్లో కలిసి ప్రజల ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని ఇకనుండి అలా చేయడం కుదరదని అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా ఏ పార్టీకి చెందిన వారైనా శిక్ష తప్పదని ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నానని వారన్నారు. ప్రజల ఆరోగ్యంతో ఎవరాడుకున్నా వారిని క్షమించే ప్రసక్తి లేదని వారు హెచ్చరించారు. నా హెచ్చరికలను ఎవరు బే ఖాతాఆర్ చేసినా వారికి శిక్ష తప్పదని, తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. పంట కాలువ గట్లపై ఉన్న చెరువుగట్టులను రైతులే స్వచ్ఛందంగా 9 మీటర్లు లోపలికి వేసుకోవాలని లేని పక్షంలో వాటిని దగ్గరుండి లోపలికి వేయించే బాధ్యత తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన క్షత్రియ కార్పోరేషన్ రాష్ట్ర ఛైర్మన్ వేగేశ్న సూర్యనారాయణ రాజు (కనకరాజు సూరి), ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు తనయులు కనుమూరి భరత్ వర్మ, కొత్తపల్లి నాగరాజు, జనసేన ఉండి నియోజకవర్గ ఇన్చార్జి జుత్తిగ నాగరాజు, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జుత్తిగ శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు కరిమెరక నాగరాజు, గ్రామ సర్పంచ్, తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు బందారు వీర రాఘవులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణంరాజు, రాజన్ రాజు,బోస్ రాజు, జడ్పిటిసి రణస్థల కనకదుర్గ మహంకాళి,ఎంపీపీ ఇందుకురి శ్రీహరినారాయణరాజు,పేరిచర్ల బాలరాజు,మాజీఎంపీపీడలియాలక్ష్మి,నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో జీవో నెంబర్ 3ని పునరుద్ధరించాలి

– ఉద్యోగాలు 100 శాతం గిరిజనులకే ఇవ్వాలి : సిపిఎం




**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏజెన్సీలో జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు ఆర్డినెన్స్ తెచ్చి స్పెషల్ డీఎస్సీ నిర్వహించాలని, అప్పటివరకు ఏజెన్సీలో డీఎస్సీ రిక్రూట్మెంట్ వాయిదా వేయాలని సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇదే అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో జరిగిన అధికారుల సమీక్షా సమావేశంలో మూడు ఆప్షన్స్ పరిశీలనకు వచ్చినట్లు వస్తున్న వార్తలను ఉద్దేశించి రవి మాట్లాడుతూ కేవలం ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు 100 శాతం రిజర్వేషన్ కల్పించడం తప్ప మరో ఆప్షన్ లేదని స్పష్టం చేశారు. మిగతా ఇతర ఏ ఆప్షన్ తీసుకున్నా అది గిరిజన నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేసినట్లు అవుతుందని అన్నారు. ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంగా, ఇటీవల అరకు వచ్చిన సందర్భంగా జీవో నెంబర్ 3ని పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీని తక్షణమే నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దరఖాస్తు గడువు ఈ నెల 15తో ముగియ నున్నందున ఈ సమస్యను అత్యవసరంగా భావించి చర్యలు తీసుకోవాలని, ఏజెన్సీలో అప్పటిదాకా డీఎస్సీ వాయిదా వేసి తదుపరి స్పెషల్ డిఎస్సి నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పది ఎకరాల గడ్డివాము దగ్ధం



**పాలకోడేరు,మేజర్న్యూస్ :** పాలకోడేరు మండలం విస్సాకోడేరు గ్రామంలో మంగళవారం జరిగిన అగ్ని ప్రమాదంలో పది ఎకరాల గడ్డివాము దగ్ధమైంది. వివరాల్లోకి వెళితే విస్సాకోడేరు గ్రామానికి చెందిన రైతు బందారు సత్యనారాయణ పశు గ్రాసం నిమిత్తం పది ఎకరాల ఎండు గడ్డిని నిల్వ చేసుకోగా ప్రమాదవ వాస్తు ఆ గడ్డివాముకు నిప్పు అంటుకోవడంతో ఉవ్వెత్తిన ఒక్కసారిగా మంటలు ఎగబడటంతో స్థానికులు భీమవరం అగ్నిమాపక కేంద్రానికి సమాచారంఅందించడంతో వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ఏడిఎఫ్ఓ సూర్య ప్రకాశం నేతృత్వంలో సుమారు గంట పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకురావడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ అగ్ని ప్రమాదం వల్ల సుమారు 50 వేల రూపాయల ఆస్తి నష్టం సంభవించినట్లు ఏడిఎఫ్ఓ సూర్య ప్రకాశం తెలిపారు.

# భవిష్యత్తు త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీదే

– ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** భవిష్యత్తు త్రీడి ప్రింటింగ్ టెక్నాలజీ రంగానిదేనని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి సూచించారు. సంస్థ లోని మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో త్రీడి ప్రింటింగ్ టెక్నాలజీపై 8, 9, 10వ తరగతి విద్యార్థులకు ఐదు రోజులపాటు నిర్వహించనున్న ఉచిత శిక్షణ కార్యక్రమం మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమానికి మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ సంతోష్ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత వేగంగా విస్తరిస్తున్న రంగాల్లో త్రీడి ప్రింటింగ్ రంగం ఒకటని తెలిపారు. ఈటెక్నాలజీ తో నాణ్యమైన వివిధ రకాల వస్తువులు, బొమ్మలు, భవనాలు, వంతెనలను ఎవరికి నచ్చిన డిజైన్లలో వారు ఎంతో అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దుకోవచ్చని చెప్పారు.విద్యార్థులు త్రీడి ప్రింటింగ్ టెక్నాలజీపై నైపుణ్యాలను పెంపొందించుకుని అంకుర పరిశ్రమలను ఏర్పాటుచేసే స్థాయికి ఎదగాలని వివరించారు. డీన్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ డాక్టర్ వి.సందీప్ మాట్లాడుతూ త్రీడి ప్రింటింగ్ టెక్నాలజీ పలు విభిన్న రంగాల్లో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. కార్యక్రమానికి కో ఆర్డినేటర్ గా వ్యవహరించిన, ఆచార్యులు డాక్టర్ కార్తికేయ శర్మ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం పట్టణంతోపాటు చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన పలు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల నుంచి 200 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకోగా వారిలో నుంచి 40 మంది విద్యార్థులను ఈ కార్యక్రమానికి ఎంపిక చేశామని వివరించారు.

## ఎర్రం శెట్టి వెంకటరత్నంకు జైల్ సింగ్ మెమోరియల్ అవార్డ్



**పాలకొల్లు,మేజర్న్యూస్:** విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రం వేదికగా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఎపిజెయు) 5వ వార్షికోత్సవం సందర్భంగామాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ నేషనల్ మెమోరియల్ అవార్డ్స్ పాలకొల్లుకు చెందిన ఎర్రం శెట్టి వెంకటరత్నంకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ సమాజానికి విశిష్ట సేవలు అందిస్తున్న వారిని గుర్తించి ఈ విధంగా సత్కరించి జాతీయపురస్కారాలను అందజేయడం ఆనందంగా ఉందని మరిన్ని సేవలను చేస్తానని అన్నారు.స్థానికంగా సామాజిక,సాహితీ ,శ్రీ కృష్ణదేవరాయ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యర్రంశెట్టి వెంకటరత్నంను పట్టణ ప్రముఖులు అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు, ఆంధ్రప్రదేశ్జర్నలిస్ట్ యూనియన్ ప్రతినిధులు ,మైనారిటీ వ్యవహారాల సలహాదారులు,మాజీ శాసనమండలి అధ్యక్షులు ఎంఎ షరీఫ్ సత్కరించి జాతీయ సామాజిక సేవా పురస్కారాన్ని అందజేశారు.

## రైతు సోదరులు భూసార పరీక్ష చేయించుకోవాలి

– జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా



**ఆగిరిపల్లి,మేజర్న్యూస్:** రైతు సోదరులందరు భూసార పరీక్ష చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా తెలిపారు. ఏలూరు జిల్లా వ్యవసాయాధికారి ఆగిరిపల్లి మండలం వడ్లమాను రైతుసేవా కేంద్రమును(ఆర్ఎస్కె)ను సందర్శించారు.మంగళ వారం మండల వ్యవసాయాధికారి పలగాని చెన్నారావు అధ్వర్యంలో రైతుసేవ కేంద్రముల ఇంచార్జి లతో సమీక్షా సమావేశము నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలో భూసార పరీక్షా ఫలితాల కొరకు మట్టి నమూనా సేకరణ ప్రక్రియను పరిశీలించారు. మట్టి నమూనాలను ఎలా సేకరించాలి వాటిని భూసార ఫలితాల కొరకు,భూసార పరీక్ష కేంద్రములకు పంపించుట వరకు మొత్తం ప్రక్రియ గురించి రైతు సేవ కేంద్రము ల ఇంచార్జిలకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూసార పరీక్షలు చేయించుకొను రైతు సోదరులు తమ తమ రైతు సేవ కేంద్రములలోని గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులను సంప్రదించి, రైతు సేవా కేంద్రములో వ్యవసాయ, ఉద్యాన సహాయకులు మట్టి నమూనాలు సేకరించి రైతులకు భూసార పరీక్ష ఫలితాలను అందిస్తారని తెలిపారు.

## కాల్వ పూడికతీత పనులు ప్రారంభించిన విప్ నాయకర్



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని సీతారామపురం గ్రామంలో వంతెన దగ్గర కాలువ పూడిక తీత పనులను మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలువల పూడిక తొలగించడం వలన సాగునీరు రైతులకు పూర్తిగా అందుతుందన్నారు.సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, అవసరమైన చోట్ల పూడిక తీత పనులతో పాటు కల్వర్టులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలవకొ లను తాతాజీ,జిల్లా డెల్టా వైస్ చైర్మన్ గుబ్బల మర్రాజు, ఆకన చంద్రశేఖర్, వాతాడి కనకరాజు, ఇంటి మురళి, కొండేటి వెంకట్ , రాజు జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, జనసైనికు లు, తదితరులు పాల్గొన్నారు.